విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

గొప్ప మానవతా వాది రావి దుర్గా ప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, మోపిదేవి తొలి సర్పంచ్‌గా నిజాయితీతో, నిబద్ధతగా పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప మానవతావాది రావి దుర్గాప్రసాద్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ నివాళులర్పించారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు, దివిసీమ కమ్యూనిస్టు దిగ్గజలలో ఒకరైన దివంగత కామ్రేడ్ రావి దుర్గాప్రసాద్ శత జయంతి వేడుకలు మోపిదేవి మండలం రావారిపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో ఆనాడు సాగిన అనేక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిన రావి దుర్గాప్రసాద్‌ని నేటితరం నాయకులకు గుర్తుంచుకునేలా వారి కుటుంబ సభ్యులు ఇలాంటి మహత్తర కార్యక్రమం నిర్వహించడం కమ్యూనిస్టు పార్టీ నాయకులకు గుర్తింపునకు నిదర్శనం అన్నారు. నేటితరం నాయకులు దుర్గాప్రసాద్ వంటి వాళ్ళ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తమ ఉద్యమాలను ముందుకు కొనసాగించాలని పిలుపునిచ్చారు. మోపిదేవి గ్రామానికి తొలి సర్పంచ్‌గా విధులు నిర్వహించిన దుర్గాప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ మార్కుతో పరిపాలన సాగించాలని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఆనాడు దుర్గాప్రసాద్ చేపట్టిన కార్యక్రమాలు నేటి పాలకులకు సైతం ఆచరణీయంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. సీపీఐ సీనియర్ నాయకులు మాలేంపాటి కాంచనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి తాతయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ముల్లుపెద్ది రత్నకుమారి, ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్ర బెనర్జీ, జెడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, ఎంపీపీ రావి దుర్గా వాణి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, రావిరత్న ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. తొలుత పార్టీ నాయకులు కార్యకర్తలు ఎర్రజెండలు చేతపట్టి పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రావి దుర్గా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జవహర్లార్పించారు.

అక్రమంగా మట్టి తవ్వితే చర్యలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇరిగేషన్ పరిధిలో అక్రమ తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు ఆదివారం హెచ్చరించారు. మండల పరిధిలోని తుంగలవారిపాలెం పంచాయితీ శివారు కరకట్ట వద్ద అక్రమ తవ్వకాన్ని ఇరిగేషన్ అధికారులు అడ్డుకున్నారు. సమీపంలోని మామిడి తోట రైతులు అక్రమంగా పైపులైను ఏర్పాటు కోసం కరకట్టను త్రవ్వుతుండగా సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు త్రవ్వకాన్ని అడ్డుకుని త్రవ్విన డ్రైన్ ను పూడ్చివేసి అక్రమ త్రవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని రైతులను ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.

పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి సహకరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం లో స్వాతంత్ర సమరయోధుడు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ సాధన కోసం నిర్వహించే ఉద్యమంలో అందరూ కలిసి రావాలని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, పి.వి. ఫణికుమార్ కోరారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టాభి స్మారక భవన నిర్మాణం కోసం మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్ ఓసీ ఇవ్వడం లేదని ఆయన అన్నారు.కులాలకు, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా మచిలీపట్నంలో ఉద్యమం నిర్వహిస్తామన్నారు.ఇందుకుగాను అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలిసామన్నారు.త్వరలో మచిలీపట్నంలో భవన నిర్మాణాన్ని డిమాండ్ చేస్తూ పట్టాభి సీతారామయ్య విగ్రహం వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తామన్నారు.జిల్లా కోర్టు రోడ్ లో రెండు ఎకరాల స్థలంలో రూ. 40 కోట్ల వ్యయంతో నిర్మించే భవనాలకు తక్షణం అనుమతులు ఇచ్చి భవన నిర్మాణానికి కావాల్సిన ఎన్ ఓసీని ఇప్పించాలి అన్నారు.భవనం నిర్మించకపోతే ఆమరణ దీక్షకు దిగుతామన్నారు.ఈ కార్యక్రమంలో, బ్రాహ్మణ సంఘాల నాయకులు, పి కామేశ్వరరావు, ఘటిక శ్రీనివాస్, పిల్లల మర్రి మురళీకృష్ణ, లంక బాబు, శర్వాణి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు

- ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది.. ఎంపీ కేశినేని, జలీల్‌ఖాన్, ఎం.ఎస్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైసీపీని వీడి టీడీపీలో చేరడం గొప్ప విషయమని పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజవర్గ టీడీపీ కార్యాలయంలో కేశినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్.టీడీపీ మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ సమంలో వైసీపీ వీడి టీడీపీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్నీ రంగాల్లో విఫలమైందన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్ ప్రజలపై వివిధ రకాల పన్నుల బారం మోపి నడ్డి విరిచారన్నారు. పెట్రోల్, డీజిల్, ఇసుక, సిమెంట్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల పై మరింత భారం మోపారన్నారు. ప్రభుత్వం పై ప్రజలందరూ విసుగెత్తారన్నారు. జలీల్‌ఖాన్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఒక్క రోడ్డు వేయాలేదన్నారు. గత ప్రభుత్వంలో నియోజక వర్గ అభివృద్ధి అలాగే ఉందన్నారు. హాజ్‌హౌస్ నిర్మాణం ఇప్పటి వరకు చేపట్టలేదన్నారు. ముసిఫార ఖానా మాత్రం టీడీపీ ప్రభుత్వంలోనే నిర్మించామని, దాని ప్రారంభిండానికి కొన్ని ప్రభుత్వానికి కొన్ని నెలలు పట్టిందన్నారు. మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని, అర్హులైన వారికి సరైన సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ఏంపీ నిధుల నుండి డివిజన్‌లోని డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులు జరుగుతోందని చూసి వైసీపీ వీడి టీడీపీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. 51వ డివిజన్‌కు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ చేరారన్నారు. ఈ కార్యక్రమంలో లింగమనేని శివరామ ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారెపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు అమానుల్లా, ఎస్సీ సెల్ అధికారి ప్రతినిధి పరిశీపోగు రాజేష్, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు షేక్ హబీబ్, సుఖాసి కిరణ్, బేవర సాయి సుధాకర్, బుర్ర కనకారావు, డివిజన్ అధ్యక్షులు నాగేశ్వర రావు, చిన్న సుబ్బయ్య నీలం మనోజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కొప్పుల గంగాధర్ రెడ్డి , దూది బ్రహ్మయ్య యాదవ్, మైలంపల్లి రాజు, గంటా రాజు బేవర రవి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఇళ్లు!

- ఉగాదికి పూర్తయ్యేనా?
- మౌలికవసతుల కల్పనలో విఫలం
- జగనన్న కాలనీలు పునాదులకే పరిమితం
- ఆందోళనలో లబ్ధిదారులు
- పట్టించుకోని పాలకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న జగగన్న గృహాలు ఆరంభంలోనే అభాసుపాలవుతున్నాయి... జగనన్న కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు... జగనన్న కాలనీలలో సత్వరమే పూర్తిస్థాయిలో పక్కాగృహాలు నిర్మించుకోవాలంటూ అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు ఒత్తిడిలు తెస్తున్నారని, ఆ కాలనీలకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని లబ్ధిదారులు ఆందోళన చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం ఆ కాలనీలకు అత్యవసరమైన వసతులు చూపించడంలో అవలంభిస్తున్న ధోరణితో ఇళ్ళు నిర్మించుకోలేని స్థితిలో లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇళ్ల నిర్మాణాలు పునాదుల దశలోనే ఉంటే ఉగాదికి గృహ ప్రవేశాలు ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు...

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 18 లేఔట్లలో 1799 మందికి ఇళ్ళు మజూరయ్యాయి. అలాగే సొంత స్థలాలలో 755 మంది ఇళ్ళు నిర్మించుకోవడానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. గృహాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన రూ.1.80 లక్షలు పునాదులకు సరిపోకపోయినా అధికారుల ఒత్తిడికి తలొగ్గి అప్పో సొప్పోతెచ్చి పనులు ప్రారంభించారు. ఆయా కాలనీలలో పూర్తిస్థాయి మెరక కొరత, విద్యుత్ స్తంభాల కొరత, రహదారుల కొరత వంటి మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ప్రస్తుతం అధిక శాతం గృహాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే నన్నరీతిలో దర్శనమిస్తున్నాయి. మండలంలో మంజూరైన 18 లేఅవుట్‌లలో ఒకటో రెండో తప్ప మిగిలిన వాటిల్లో మెరకపనులు సైతం అరకొరకగా సాగాయి. దీంతో ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన లబ్ధిదారులు అయోమయస్థితిలో పడిపోయి తాత్కాలికంగా వాయిదా వేసుకున్న సంఘటనలు కోకొల్లలు. భట్లపెనుమర్రులో 170కు 47 మంది లబ్ధిదారులు ప్రారంభించగా వివిధ స్థాయిలలో ఇళ్ళపనులు ఉన్నాయి. కూచిపూడిలో 265 మందికి 103 మంది పనులు ప్రారంభించి 38 మంది పూర్తి చేసుకున్నారు. మిగిలిన వారు బేస్మెంట్, సగం పూర్తి చేసి ఇళ్లకే పరిమితమయ్యారు. మొవ్వ-1లో 230 మందికి 110 మంది, మొవ్వ-2లో 130 మందికి 60 మంది, వేములమడలో 93 మందికి 27 మంది, కాజ-1లో 151 ముందుకి 61 మంది, కాజ-2 లో 200 మందికి 89 మంది, పెడసనగల్లులో 126 మందికి 41 మంది, మంత్రిపాలెంలో 98 మందికి 23 మంది, నిడుమోలులో 199 మందికి 46 మంది, అయ్యంకిలో 103 మందికి 57 మంది, పెదపూడిలో 327 మందికి 78 మంది, అవిరిపూడిలో 78 మందికి 17 మంది, కోసూరులో 260 మందికి 67 మంది, పెదముత్తేవిలో 112 మందికి 59 మంది పనులు ప్రారంభించుకుని వివిధ స్థాయిలో ఉన్నాయి, చినముత్తేవిలో సొంత స్థలాల్లో 47 మంది పనులు ప్రారంభించుకోగా కేవలం 17 మంది మాత్రమే పూర్తి చేశారు. మండలంలో మంజూరైన 2754 గృహాలకు కేవలం 464 పూర్తి అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ఇళ్ళు పూర్తయిన కాలనీలలో ఎదురు మధురగానే గృహప్రవేశాలు చేసుకున్న వారి సంఖ్య తక్కువమందే ఉన్నారు. కొన్ని కాలనీలకు అయితే నిర్మించుకుంటున్న ఇళ్లను తడుపుకోవటానికి మాత్రమే ఏర్పాటు చేశారు. దీనికి తోడు రహదారుల సౌకర్యం కూడా లేకపోవడంతో ముడిసరుకు తోలుకోవడానికి లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. కాలనీలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చోరీలు కూడా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దశలో చేతిపంపు తల, ఇంటికి వినియోగించుకునే ఇనపచువ్వలు దొంగల పాలవుతున్నాయి. ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి దాపురించడంతో ఆ కాలనీలో పిచ్చిమొక్కలు పెరిగి అడవులను తలపింపచేస్తున్నాయి. ఈ దశలో జగనన్న కాలనీ నిర్మాణాలు మందగొడిగాసాగుతున్నాయి.

మెటీరియల్ తెచ్చుకోవడానికి పాట్లు

కూచిపూడి కాలనీకి రహదారి సౌకర్యం లేకపోవడంతో మెటీరియల్ తెచ్చుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నాను. గతుకులమయంగా ఉన్న రోడ్డు మూలంగా కిరాయికి రిక్షాలు గాని బండ్లు గాని రావటం లేదు, దీనితో వచ్చిన సిమెంటు ప్లాట్లు దగ్గరికి రాలేక గడ్డ కట్టే స్థితి ఏర్పడింది. ఇసుకకొరత కూడా అధికంగా ఉంది.

-యారా శ్రీనివాసరావు, కూచిపూడి

విద్యుత్ ఏర్పాటు చేయాలి

నేను పెదపూడి జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకున్నాను. కరెంటు, రోడ్డు, నరక సమస్య అధికంగా ఉంది. రాత్రిపూట కాలనీలోకి రావాలంటే భయమేస్తోంది. ఇటీవల మా కాలనీలో దొంగల బెడద పెరిగింది. మొత్తం కాలనీకి మూడు స్తంభాలు వేసి ఇల్లు తడుపుకోవడానికి రెండు స్విచ్ బోర్డులుపెట్టారు. అధికారులు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

-కొప్పుల రాజేంద్ర, పెదపూడి

అడవులను తలపిస్తున్న జగనన్న కాలనీ

గృహానికి నిధులు పెంచాలి..

జగనన్న కాలనీలకు అన్నీ సమస్యలే మెరక కొరత అధిక లేఅవుట్లలో కనబడుతోంది. బేస్మెంట్ వేసుకుని ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉండటంతో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. ఇళ్ల నిర్మాణానికి ఇప్పుడు ఇస్తున్న రూ.1.80 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలి దీని మీద మా పోరాటం కొనసాగుతుంది.

-దగాని సంగీతరావు,
సీపీఐ పామర్రు నియోజకవర్గం కార్యదర్శి

మెగా గ్యాస్ లీకై మంటలు

విశాలాంధ్ర-గన్నవరం : ముస్తాబాద్ రోడ్డులో వెంకట నరసింహపురం కాలనీ దగ్గర ఆదివారం మెగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోగా మంటలతో స్థానికులు ఆందోళన చెందారు. కాలనీ వాసులు ఆందోళనతో సురక్షిత ప్రాంతాలకు పరుగులుతీశారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీకి విద్యార్థిని తేజశ్రీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయస్థాయి తైక్వాండో 2023 పోటీలకు ఈశ్వర్ అకాడామి విద్యార్థిని కూతాడ తేజశ్రీ ఎంపికైంది. రాష్ట్రంలోని ఎలమంచిలిలో వై.యస్.ఆర్ స్టేడియంలో ఈ నెల 10, 11, 12 తేదీలలో నిర్వహించిన పోటీలలో ఈశ్వర్ డ్యాన్స్ అండ్ మార్షల్ ఆర్ట్ అకాడమీ తరుపున కాడెట్ క్యాటగిరి అండర్ 47 విభాగంలో కూతాడ తేజశ్రీ గోల్డ్ మెడల్ సాధించింది. రాజస్థాన్‌లో ఈ నెల 29 నుండి జరిగే జాతీయ తైక్వాండో పోటీల్లో పాల్గొంటుందన్నారు. అకాడమీ అధ్యక్షులు పి విశ్వ ఎంపైర్‌గా నిర్వహించిన ఈశ్వర్ విద్యార్థిని కోచ్ కె.వి సుబ్బారావులను ఆదివారం అభినందించారు. తల్లిదండ్రులను అభినందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బి.ఇ.పి ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బొండాడ రాఘవేంద్రరావు అన్నారు. విజ్ఞానవిహార్ పాఠశాల 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలలో ఉత్సాహంగా దూసుకుపోయేలా ప్రోత్సాహ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కె. బలరామ్, డాక్టర్ నాగలక్ష్మీ, ఎమ్ గోవిందరావు, మానేపల్లి కోటయ్య, కన్నా భాస్కరరావు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఏప్రిల్ 3వ తేదీ నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత దిశలో ఆయా పాఠశాల యాజమాన్యాలు పయనిస్తున్నాయి. దీనిలో భాగంగానే ఆదివారం ఇంగ్లీష్ సబ్జెక్టులో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. సిద్ధేంద్ర జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పామర్తి శ్రీనివాసరావు 35 మంది పిల్లలకు ఈ తరగతులు నిర్వహించారు. మొవ్వ హైస్కూల్ లో 171 మంది, పెడసనగలులో 32 మంది, భట్లపెనుమర్రు లో 45 మంది, చినముత్తేవిలో 22 మంది, కోసూరులో 25 మంది, నిడుమోలులో 51 మంది, పెదముత్తేవిలో 16 మంది ఇంగ్లీష్ పాఠాలను ఉపాధ్యాయులు చదివించారు

పేకాట స్థావరంపై ఎస్ఐ ఆకస్మిక దాడి

విశాలాంధ్ర-పెడన : నందిగామలో పొలములలో పేకాట ఆడుతున్న వారిపై పెడన ఎస్ఐ రవిచంద్ర కుమార్ ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో 15 మంది పేకాట రాయులను అరెస్టు చేసి రూ.13,340ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట జూదాలు ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా చదరంగ విజేతలు వీరే

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా U-11 బాల, బాలికల చదరంగ పోటీలు నువ్వా నేనా అనే విధంగా రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను జిల్లాలోని వెటర్నరీ కాలని ఉద్యానవనము వేదికగా జూనియర్సన్ చెస్ అకాడమీ డైరెక్టర్ మందుల అనిత ప్రారంభించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లూరి సుబ్బారావు మాట్లాడుతూ చిన్న వయసులోనే చదరంగం నేర్చుకొని పోటీలు లో పాల్గొనడం ద్వారా జీవితంలో, చదువులోనూ అనేక ఉన్నతమైన విజయాలను సాధిస్తారని పేర్కొన్నారు. విజేతలు: బాలికల విభాగంలో నారాయణ రిషిత 4/4 పాయింట్లతో ప్రథమ సిహెచ్ . అమూల్య 3/4 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో తే ముకాష్ రావు 5/5 పాయింట్లలో ప్రథమ, అనగాని శశాంక్ 4/5 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ విజేతలు రాష్ట్రస్థాయి 11బాల, బాలికల పోటీలకు మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా, మందుల రాజీవ్ గెలుపొందిన విభేతలకు ట్రోఫీలు సర్టిఫికెట్స్" తో అభినందనలు తెలిపారు.

గవర్నర్‌పేటలో దారి దోపిడీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ గవర్నర్‌పేటలో దారి దోపిడీ జరిగింది. ఈ ఘటన ఆదివారం గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కృష్ణలంకకు చెందిన అక్బర్‌ఆలీ అతని స్నేహితుడు వర్క్ బిల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పనుల నిమిత్తం శనివారం అర్ధరాత్రి హైదరబాద్ నుండి విజయవాడకు వచ్చారు. సర్జప్యాలెస్ మీదుగా కృష్ణలంక వైపు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని నలుగురు దుండగులు రెండు ద్విచక్రవాహాలపై వచ్చి వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్, చేతిలోని బ్యాగ్‌ను దోపీడీ చేశారు.ఈ మేరకు బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

మలబార్ సమాజ సేవా కార్యక్రమాలు అభినందనీయం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మలబార్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విజయవాడలో విద్యార్థినులకు 375 మందికి 33లక్షల34వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ మలబార్ గోల్డ్&డైమండ్స్ వ్యాపారమే కాదు సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినంధనీయమని అన్నారు. మలబార్ ఛారిబుల్ ట్రస్ట్ ఇచ్చే స్కాలర్‌షిప్‌లు చదువుకి ఉపయోగపడే విధంగా చూసుకోవాలని విద్యార్థులు ఉన్నతమైన దశను నిర్ధేశించుకోవారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏస్ పద్మజ (ఎస్. డి. ఎం. ఏస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ , సి .ఎస్. ఎస్.ఎన్ రెడ్డి (డి.ఇ.వి.ఓ ఎన్.టీ.ఆర్ జిల్లా) బి.ఎస్.ఆర్.వీ ప్రసాద్ (డి.ఇ.వి.ఓ జిల్లా) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయగా, ప్రజాప్రతినిధులు, ఇతర స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మలబార్ గోల్డ్ & డైమండ్స్, విజయవాడ జోనల్ స్టోర్ హెడ్ షినోజ్ మరియు మలబార్ గ్రూపు మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం- చిలకలపూడి, ఘంటశాల (మం॥)

టెండరు ప్రకటన ది. 13-3-2023

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, చిలకలపూడి గ్రామ పంచాయతీకి 2023-24వ సం॥మునకు ఈ దిగువ తెలియపర్చిన పనులు చేయుటకు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 16-3-2023వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00ల నుండి మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం గం॥ 03.30 ని॥లకు అప్పటివరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరుకాలము	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటరు	2	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
3.	ఎలక్ట్రీషియన్	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
4.	పైపులైనులు రిపేర్లు మరియు పంపుల రిపేర్లు	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం

నోటు : సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- శ్రీమతి కొణతం విజయలక్ష్మి, సర్పంచ్, చిలకలపూడి
సం/- శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, చిలకలపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయం- వి.రుద్రవరం ఘంటశాల (మం॥)

టెండరు ప్రకటన ది. 13-3-2023

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, వి.రుద్రవరం గ్రామ పంచాయతీకి 2023-24వ సం॥మునకు ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 16-3-2023వ తేదీ ఉదయం గం॥ 10.00ల నుండి గం॥ 11.30ని.ల వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం గం॥ 12.30 ని॥లకు అప్పటివరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరుకాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటరు	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	పారిశుధ్య నిర్వహణ	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
3.	ఎలక్ట్రీషియన్	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
4.	పైపులైనులు రిపేర్లు మరియు పంపుల రిపేర్లు	1	ది.01:04:2023నుండి 31:03:2024 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం

నోటు : సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- యనిగళ్ళ రామకృష్ణ ప్రసాద్, సర్పంచ్, వి.రుద్రవరం
సం/- యార్లగడ్డ శివరామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, వి.రుద్రవరం

ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం మహాసభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఇఫ్టూ అనుబంధం నగర 11వ మహాసభ ఈనెల 26న జరుగుతుందని దానిని విజయవంతం చేయాలని ఆటో యూనియన్ నగర అధ్యక్షులు డి. శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఆదివారం రైల్వేస్టేషన్ పార్శిల్ గేట్ వద్ద వద్ద ఆటో సంఘం జనరల్ బాడీ సమావేశం సంఘం అధ్యక్షుడు ఏ. జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 23 ఏళ్లలో ఆటో సంఘం మహాసభలు పది జరిగాయన్నారు. ఇప్పుడు 11వ మహాసభ జరుగుతున్న నేపథ్యంలో కార్మికుల సమస్యలపై మహాసభలో చర్చిస్తున్నట్లు తెలిపారు. అధిక చాలానాలు, జరిమానాలకి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలని మార్చి నాలుగు లేబర్ కోడ్స్‌ని అమలు చేయజూస్తుందని తెలిపారు.ప్రగతిశీల ఆటో సంఘం నగర ప్రధాన కార్యదర్శి సీహెచ్ పెద్దిరాజు మాట్లాడుతూ ఆటో కార్మికులు నిరంతరం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వాహన మిత్ర పేరుతో పదివేల రూపాయాలిచ్చి అధిక జరిమానాలు వేలాది రూపాయలు జగన్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు.పెరిగిన సీఎన్జీ గ్యాస్, పెట్రోల్ ధరలకు వ్యతిరేకంగా మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆటో యూనియన్ నగర కోశాధికారి డి. శ్రీధర్ బాబు, ఆర్. శ్రీను, పి.రఫీ, స్టాండ్ కార్యదర్శి నాగాచారి, బుజ్జి,సురేష్, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలతో గజగజ

- గుడివాడలో ఆసుపత్రులన్నీ ఫుల్
- మునిసిపల్ అధికారులు అలసత్వం
- లోపించిన పారిశుద్ధ్యం
- కలుషిత నీరే వ్యాధులకు కారణం

ప్రజారోగ్యం మంచానపడింది. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు పట్టణంలో ఎక్కడ చూసిన దోమలు సైర విహారం చేస్తూ ప్రజలను అనారోగ్యాల భారిన పడవేస్తునాయి. ఒక పక్క కొవిడ్ పాజిటివ్ హెచ్3ఎన్2 ఇన్ఫ్లుయెంజా కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని చూస్తున్న గుడివాడ మునిసిపల్ అధికారులు, వైద్య అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు.

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో ఎక్కడా ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. జ్వరాల విజృంభణకు ప్రధాన కారణం పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ లోపించడం, అంతర్గత డ్రైన్‌లలో పూడిక పేరుకుపోయి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. డ్రైన్‌లలో మురుగు నీరు పారుదల లేకపోవడం ప్రధాన కారణంగా ఉంది. డ్రైన్‌లలో చెత్త, పూడికను తొలగించకపోవడం వల్ల దోమల విజృంభణ పెరిగి వ్యాధులతో ప్రజలు అసువత్రి పాలవుతున్నారు.

గుడివాడ పట్టణం జ్వరాలతో గజగజలాడుతోంది. పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. మలేరియా, వైరల్ ఫివర్ జ్వరాలతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా జ్వరాల బారిన పడినవారిలో ఎక్కువగా చిన్నారులున్నారు. దీంతో చిన్నారులు పరిస్థితి దారుణంగా ఉంది. మూసిన కన్ను కుడా తెరవడంలేదంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. పట్టణంలోని ఆసుపత్రులలో ఉన్న పడకలన్ని రోగులతో నిండిపోయాయి. పట్టణంలోని తాగు నీటి కాలుష్యంతో టైఫాయిడ్, కామెర్ల వ్యాధులు, పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో దోమలు వ్యాపించి విషజ్వరాలు, మలేరియా వ్యాధులు విజృంభిస్తున్నట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. ఏరియా ఆసుపత్రికి రోజుకు 100 మంది వైద్య చికిత్సలు పొందుతుండేవారు. వారం రోజుల నుండి వ్యాధిగ్రస్థుల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని ఆసుపత్రి వర్గాలంటున్నాయి. ఒక పక్క కొవిడ్ పాజిటివ్ హెచ్3ఎన్2 ఇన్ఫ్లుయెంజా కేసులు పెరుగుతుండటంతో ప్రజలు అందోళన చెందుతున్నారు.

ప్రైవేటు ఆసుపత్రులతో జేబులకు చిల్లు :

జ్వరాలతో చిన్నారులను తీసుకుని తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రులకు క్యూకట్టారు. ఒక్కొక్క ఆసుపత్రిలో రోజుకు 200 మంది చిన్నారులు వైద్య చికిత్సలకు వస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గమనించవచ్చు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే వారి జేబులకు చిల్లులు పడుతున్నాయి. వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. రోజుకు ఒక్కొక్క ల్యాబ్‌లో 600మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వెయ్యి రూపాయలు ఖర్చు కానిదే సాధారణ జ్వరం తగ్గని పరిస్థితి నెలకొంది. విషజ్వరాలు, టైఫాయిడ్‌లకు గురైన వారు 10 రోజుల వరకు నీరసించి పోతున్నారు.

దోమల స్వైర విహారం:

దోమలు స్వైర విహారానికి పట్టణంలోని 36 వార్డుల ప్రజలు జ్వరాల బారినపడి ఆసుపత్రుల పాల్వతున్నారు. త్రాగునీటి కలుషితం కారణంగా కూడ జర్వ పీడితుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పాకింగ్, స్రైయింగ్ చేయడం మున్సిపల్ సిబ్బంది ఎపుడో మర్చిపోయారని ప్రజలు అరోపిస్తున్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో చెత్త పెరుకుపోయి దుర్గంధం వ్యాపించి ప్రజలు ఆనారోగ్యల పాలవుతునారు. పట్టణంలో త్రాగునీటి పైపులైన్లు ఎక్కువ శాతం డ్రైనేజీలోనే ఉండటంతో లీకేజీలు ఏర్పడుతున్నాయి. త్రాగునీరు డ్రైనేజీ నీరు కలషితం ఆయి వ్యాధులు ప్రభలుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

డ్రైన్‌లలో పూడికే కారణం:

డ్రైనేజి వ్యవస్థ అధ్వానంగా తయారై మురుగునీరు పారుదల సక్రమంగా లేక పోవడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. వీటి కారణంగానే విష జ్వరాలు వస్తున్నా ఆధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని డ్రైనేజీలను శుభ్రపరచడానికి ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ప్రధాన డ్రైన్‌లలో పూడికను తీసారుగానీ అంతర్గత డ్రైన్‌ల వంక చూడలేదు. మురుగు లేకుండా చూడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరించడం వల్లే పారిశుద్యం అస్తవ్యస్తం తయారైయిందని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

ప్రధాన డ్రైను అయిన చింతల కాల్వ పూడికతీత పనులు అనేక సార్లు చేపట్టినప్పటికి ఎందుకు పూడుకుపోతుందో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది.

అధికారులుకు, కాంట్రక్టర్లలకు, చింతలకాల్వ బంగారుబాతు మాదిరిగా ఎప్పుడు పడితే అప్పుడు కాసుల వర్షం కురిపిస్తోంది. ఎందుకంటే పూడిక తీసిన, తీయకపోయినా బిల్లులు మాత్రం ఆగవని విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం నుండి వచ్చిన దోమల పిచ్చికారి మందును కనీసం రెండు రోజులకు ఒక్కసారి కూడా పిచ్చికారి చేసిన దాఖలాలు లేవు. వారానికి ఒక్కసారి ఫాగింగ్ చేసినా దోమలను కొంతవరకైనా నిర్మూలించవచ్చు కానీ ఆదిశగా అధికారులు పని చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

నేడు పెంచిన సీఎన్జీ, పెట్రోల్, డీజీల్ ధరలను నిరసిస్తూ ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ : పెంచిన సీఎన్జీ గ్యాస్, పెట్రోలు, డీజిల్ పెరుగుదలను నిరసిస్తూ సోమవారం ఉదయం 10:30 గంటలకు చిట్టినగర్ సెంటర్‌లో వినూత్న నిరసన జరుగుతుందని ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దోనేపూడి శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కమ్యూనిస్టు సానుభూతిపరులు రమణమ్మ మృతి

విశాలాంధ్ర-విజయవాడ : భారత కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణరావు సోదరి పసుపులేటి రమణమ్మ (55) శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆమె మరణం వార్త తెలిసిన వెంటనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి. కోటేశ్వరావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, కేవీ. భాస్కర్ రావు, పంచదార దుర్గాంబ కొత్తపేటలోని ఆమె నివాసానికి వెళ్లి రమణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె నివాళులర్పించిన వారిలో నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, నగర నాయకులు బియ్యపు కృష్ణారావు, సింగరాజు సాంబశివరావు, పైడి కత్తులు రాము ,రాయన గురునాథం, గాడి రాము, పిట్ట అప్పారావు, సిహెచ్ రాజు, కే.శివకుమార్, నగర మహిళా సమైక్య నాయకులు దుర్గాసి రవణమ్మ, ఆర్. అనసూయ సీపీఎం నాయకులు ఆదిలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ బోయి సత్తిబాబు, వైసీపీ నాయకులు కంప గంగాధర్ రెడ్డి, స్థానిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఆదివారం జరిగిన రమణమ్మ అంతిమయాత్రలో సీపీఐ నాయకులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతమ్మ 5 రోజుల ఆదాయం రూ.10.83 లక్షలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ సందర్భంగా ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు విరాళాల రూపంలో రూ.12,333 వేలు, దర్శనం ద్వారా రూ.5.86 లక్షలు కేశకండనశాల ద్వారా రూ.1.83 లక్షలు మొత్తం రూ.10,83,698 లక్షలు వచ్చిన్నట్లు ఆలయ చైర్మన్ ఇంజం. కేశవరావు, ఈఓ జివిడి ఎన్. లీలాకుమార్. తెలిపారు.

అన్నదానానికి రూ.15 వేలు విరాళం

తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన ప్రసాదానికి పెనుగంచిప్రోలు గ్రామస్తులు పెంటాల మాధవరావు నిర్మల దంపతుల కుమారుడు గోపి అరవింద్ రూ.15 వేలు ఆలయ ఇన్‌స్పెక్టర్ బత్తుల కృష్ణమోహన్ చేతులమీదుగా విరాళం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

డాక్టర్ పట్టాభి ఉచిత కంటి పరీక్షా శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" సూక్తి స్ఫూర్తితో ఆంధ్రాబ్యాంక్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా విజయవాడ ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విన్ విజన్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో గొల్లపూడి ఆషా హాస్పిటల్‌లో డాక్టర్ పట్టాభి ఉచిత కంటి పరీక్షా శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 150 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. పరీక్షలు జరిగిన వారిలో 62 మందికి కేటరాక్ట్ ఆపరేషన్ అవసరమౌతుందని నిర్ధారించి, వారందరికీ ఉచితంగా కేటరాక్ట్ ఆపరేషన్ చేయించుటకు నిర్ణయించారు. విన్ విజన్ కంటి హాస్పిటల్ వైద్యబృందం డా. నిషాంత్, డా. హారిక, డి టి. విశ్వరూప్‌ల నేతృత్వంలో బ్యాంక్, ఆషా హాస్పిటల్ సిబ్బంది సహకా రంతో హాజరైన పేషెంట్లందరికీ రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు సంపూర్ణ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విశ్రాంత జనరల్ మేనేజర్ జీఎస్‌వీ. కృష్ణారావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్, విశ్రాంత అధికారులు దేవినేని నన్నారామ్, కోఆర్డినేటర్ వి.జగన్మోహనరావు, యన్. కృష్ణమోహన్, మాలకొండయ్య, బి.ఎ. రాజు, నరసింహం, ఎంవీఎస్. శర్మ, పి .నారాయణరావు, బీవీవీ. కొండలరావు, కేవీఎస్.శర్మ, ఎంఆర్. శేషగిరిరావు, ఎల్‌వీఎస్.కామేశ్వరరావు, ఏవీ.రమణ, కే.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు

విశాలాంధ్ర-వత్సవాయి: వీధి కుక్కల దాడిలో చిన్నారి గాయాల పాలైన సంఘటన మండలంలోని వేములనర్వ గ్రామంలో చోటుచేసుకుంది. నాలుగు సంవత్సరాల చిన్నారి గద్దల అలేఖ్య ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ ఉండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలైంది. చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి కుక్కలను తరిమివేసారు.. గాయాల పాలైన అలేఖ్యను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా వైద్య సిబ్బంది ప్రాణాపాయం లేదని చెప్పడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కూడా కుక్కలు దాడి చేసి చిన్నారులను గాయాల పాలు చేసిన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంటపడడం వాహన చోదకులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులుస్పందించి పరిష్కార మార్గాలు చూపాలని గ్రామ ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

మందగిస్తున్న మామిడి ఎగుమతులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఉత్తరాది రాష్ట్రాలకు విస్సన్నపేట ప్రాంతం నుంచి పెద్దఎత్తున కొనసాగే మామిడి ఎగుమతులు మందగిస్తున్నాయి. సాగు గణనీయంగా తగ్గిపోవటం గిట్టుబాటు ధర, కాయ నాణ్యత కొరవడటం వంటి సమస్యలు ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాల్లోని పలు గ్రామాల నుంచి విస్సన్నపేట కేంద్రంగా ప్రతి ఏటా మామిడి ఎగుమతులు కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా మార్చి నెలలో రోజుకు కనీసం 50 టన్నుల వరకు ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతవుతుండగా ఈ ఏడాది ఇప్పటివరకు 20 టన్నులకు మించి మామిడిని వ్యాపారులు ఎగుమతి చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు కోతులు, తెగుళ్ల బెడద కారణంగా రైతులు మామిడికి ప్రత్యామ్నాయంగా పామాయిల్ వంటి తోటల సాగుకు మొగ్గు చూపటంతో ఇది ఎగుమతులపై ప్రభావం చూపుతోంది. మరోవైపు పెట్టుబడి వ్యయం అధికమవ్వటం, రసాయన మందుల కారణంగా మామిడికాయల్లో నాణ్యత కొరవడటం కూడా ఇందుకు కారణాలుగా కనిపిస్తున్నాయి. మామిడి సాగు అభివృద్ధికి ప్రభుత్వం కనీస అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవటంతో రైతులు ఇష్టానుసారం పురుగుమందుల వినియోగించటంతో నాణ్యతపై దుష్ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం మహారాష్ట్ర, పూణే, కలకత్తా, ఢిల్లీ తదితర ప్రాంతాలకు రోజుకు విస్సన్నపేట మార్కెట్ నుంచి 20 టన్నుల లోపు ఎగుమతులు సాగుతున్నట్లు ఈ ప్రాంతంలో మామిడి వ్యాపారం చేసే తుమ్మలపల్లి గోపి తెలిపారు.

అగ్నికుల క్షత్రియలపై చిన్నచూపు తగదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అగ్నికుల క్షత్రియ కులస్తులు రాష్ట్రంలో ఎంతో వెనుకబడి ఉన్నారని ముఖ్యంగా రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుండటంతో తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదని అగ్నికుల క్షత్రియ జాతీయ అధ్యక్షుడు నాగిడి సాంబశివరావు తెలిపారు. ఆదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తమ కులస్తులు దాదాపు 40 లక్షల మంది ఉన్నారని కానీ ఏ రంగాల్లో కూడా అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి,చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తమకు మంత్రి పదవులు ఇచ్చి ప్రాధాన్యత కల్పించారన్నారు. ప్రస్తుం జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. తాము అందోళనలు చేస్తే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ఇచ్చారు కాని దాని వలన ప్రయోజనం కలగటంలేదన్నారు.నిధులు కూడా కేటాయించలేదని దాంతో లోన్లు పెట్టు కోవడానికి అవకాశం లేకుండా పోయిందని బ్యాంకర్లు కూడా మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తమకు 5 ఎమ్మెల్యే,2 ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ వైస్ ప్రెసిడెంట్ మేధా వెంకటేశ్వరరావు,యూత్ ఫోర్స్ అధ్యక్షులు చింతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు రానున్న ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన పోటీ చేసేందుకు అన్ని రాజకీయ పక్షాలు అవకాశం ఇవ్వాలని అలా ఇచ్చిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని రాష్ట్ర యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులకి ఏ ఒక్క సమస్య వచ్చినా తాము అండగా ఉంటామన్నారు.2024 ఎన్నికలు జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు 35 ఎమ్మెల్యే సీట్లు,5 ఎంపీ స్థానాలను కేటాయించాలన్నారు.ఇప్పటివరకు అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండు తమను కేవలం ఓట్ బ్యాంక్ మాదిరిగానే ఉపయోగించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు యూత్ ప్రెసిడెంట్ నెమలి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అఖిల భారత దోబీ మహా సంఘ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల నారాయణ డిమాండ్ చేశారు. అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నాసిక్ లో జరిగిన అఖిల భారత దోభిమహాసంఘ్ జాతీయ అధ్యక్ష ఎన్నికలలో న్నికైన కృష్ణ కుమార్ కనోజియా గారిని జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన జూపల్లి సత్యనారాయణలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.దేశంలో దాదాపు 17 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాలలో రజకులను ఎస్సీలుగా గుర్తించారన్నారు.మన రాష్ట్రంలో కుడా తమను ఎస్సీలుగా గుర్తించాలని ఎంతో కాలంగా పోరాటాలు చేస్తున్నా పట్టించుకోవటం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం త్వరలో విశాఖపట్నంలో రాష్ట్ర రజక సంఘ మహాసభను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఉప్పులూరి చంద్రశేఖర్,చిట్టివలస శివగణేష్,బొమ్మాలి వెంకటరమణ, ఎచ్చెర్ల సింహాచలం, గుద్ధ వరకు వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ ఠాగూరు గ్రంధాలయం నందు ఆదివారం మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి. దాసు ఆధ్వర్యంలో ఏపీఐడీసీ చైర్ పర్సన్ పుణ్యశీల, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలాపూర్ణమ్మ, హ్యూమన్ రైట్స్ సంఘ ప్రెసిడెంట్ శిరీష రాణిని, వైస్ ప్రెసిడెంట్ సుజాతను ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ మార్తమ్మను, సభ్యులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం-ముగ్గురి అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గంజాయి విక్రేతలను విజయవాడ గవర్నర్‌పేట పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. 750గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. సీఐ సురేష్‌బాబు కేసు సంబంధించిన విరవాలను వెల్లడించారు. చిట్టినగర్ ప్రాంతానికి చెందిన అనసూరి దుర్గసాయి(27) వాంబేకాలనీకి చెందిన ఆటోడ్రైవర్ దుర్గా మల్లేశ్వరరావు వద్ద 750గ్రాముల గంజాయిని విక్రయం చేసి షేక్.అబ్దుల్ జమీర్, షేక్.అక్బర్ వలీలకు విక్రయించాడు. సమాచారం అందుకున్న గవర్నర్‌పేట పోలీసులు ముగ్గురి అదుపులోకి తీసుకుని 750గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు ఫణీంద్ర, విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.

2 కేజీల గంజాయి స్వాధీనం-పోలీసుల అదుపులో ముగ్గురు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కలిగిన యువకులను పటమట పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ముగ్గురు కూడా సనత్‌నగర్‌కు చెందిన వారి పోలీసులు గుర్తించారు. వారి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో ఫ్లిప్ కార్ట్ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫ్లిప్ కార్టు ఇండియా ఇప్పుడు ఓ అవగాహన ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో చేసుకుంది. ఫ్లిప్ కార్టు తో సమర్థ్ కృషి కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నారు. ఈ అవగాహన ఒప్పందాన్ని విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 లో వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. మార్కెటింగ్ సహకార శాఖల ముఖ్య కార్యదర్శి చిరంజీవ్ చౌదరి, ఐఎఫ్ఎస్ ,ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్ శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేసుకున్నారు.

స్వాతంత్ర సమరయోధునికి నివాళి

విశాలాంధ్ర- కంచికచర్ల: పట్టణంలోని గొట్టే ముక్కల రోడ్డులో ఇటీవల మరణించిన స్వాతంత్ర సమర యోధుడు నంబూరు పెద్ద నరసింహారావు కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప సర్పంచ్ నంబూరు పెద్ద నరసింహారావు మృతి చెందటం తీరని లోటని అన్నారు. నంబూరు పెద్ద నరసింహారావు గతంలో కంచికచర్ల ఉప సర్పంచ్ గాను ఆయన సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు 'పోషణ్‌ట్రాకర్'పై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంగన్‌వాడీ టీచర్లకు పోషణ్ ట్రాకర్ పై అవగాహన జరిగింది. ఆదివారం ముత్యాపాలంపాడులోని ఐసీడీసీ ప్రాజెక్ట్ పరిధిలోని సెక్టర్ 1లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీడీపీఓ మంగ ఈకార్యక్రమానికి హాజరైయ్యారు. అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ ట్రాకర్ వెబ్ సైట్ కోఆర్డినేటర్ కే.మెర్విన్ పోషణ్ ట్రాకర్‌లోని పలు సమస్యలకు, మెరుగైన సమాచారం కోసం యాప్‌లోని మార్పులకు ఏవిధంగా సులభవంతంగా చేయాలో తెలిపారు. సీడీపీఓ మంగ మాట్లాడుతూ పోషణ్ ట్రాకర్ యాప్‌లో సమగ్రంగా నమోదు చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో జరగాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా యాప్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌటపల్లిలో ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని చౌటపల్లి గ్రామంలో రిటైర్డ్ అధికారి పల్లెపోగు సీయోను ఆధ్వర్యంలో పిన్నమ నేని సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యుల

బృందం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా పదిమందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరందరిని ఉచితంగా బస్సులో తీసుకెళ్లి సోమవారం ఆపరేషన్ చేయిస్తున్నట్లు సిద్ధార్థ మెడికల్ కళాశాల పిఆర్ఓ రాఘవ తెలిపాడు. కంటి పరీక్షల అనంతరం పల్లెపోగు సీయోను వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా స్వచ్ఛంద సంస్థలు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజల కోసం ప్రభుత్వాలు నిత్యం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఉంటాయని, దానికి తగ్గట్టుగా స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ముందుకు రావడం గర్వకారణం అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి కొనియాడారు. ప్రమాదాల బారినపడి కాళ్ళు చేతులు పోగొట్టుకుని ఇబ్బందుల్లో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉన్న సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల సంఘం భవనం నందు ప్రత్యామ్నాయ పరికరాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిగురుపాటి విమల నేతృత్వంలో ఎన్‌ఆర్‌ఐలు బ్యాంకుల తోడ్పాటుతో ముందుగానే కొలతలు తీసుకున్న 75 మందికి కృత్రిమ కాళ్ళు చేతులు అందించారు. ఇద్దరికి వీల్ చైర్‌లను ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన విష్ణు, భాగ్యలక్ష్మిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విమల, కోస్టల్ బ్యాంక్ అధికారులు మదన్ మోహన్, రామకృష్ణ, అట్లూరి విజయలక్ష్మి ఫ్యూర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

హరివిల్లు ఫౌండేషన్ ఉచిత కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నిరుపేదలకు అందని ద్రాక్ష లాగా తయారైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను అతి పేదవారిక్కూడా అందుబాటులో తెచ్చే విధంగా హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక గుర్తింపు కార్డును ఆవిష్కరించారు. ఆదివారం ఐఎంఏ హాల్ నందు హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డును ముఖ్యఅతిథి పాల్గొన్న డాక్టర్ సమరం ఆవిష్కరించారు. వైద్యో నారయణ హరి అన్నట్టుగా ధన్వంతరి వారసులైన డాక్టర్లు దేవుడుతో సమానమని అన్నారు.హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కార్యదర్శి ఎం. వి.శరత్ కుమార్ మాట్లాడుతూ నేడు వైద్యం ఖరీదైనదిగా మారిపోయిందని ఆ క్రమంలో నిరుపేదలకు వైద్య సహాయం అందించాలని ఉద్దేశం చొప్పున ఈ పౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్‌ని అందజేస్తున్నామన్నారు. ఈ కార్డు వల్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని 16మంది డాక్టర్లు నిరుపేదలకు ఈ కార్డు ద్వారా ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. ఏపీ ఐఎంఏ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రసిక్ సంఘ్వీ మాట్లాడుతూ హరివిల్లు ఫౌండేషన్ లో నిలిపే నిరుపేదలైన వారికి ఇటువంటి సేవకురాలు చేయటమే కాకుండా వృద్ధాశ్రమానికి డైపర్లు, బట్టలు,నిరాశ్రయులకు మూగ జీవాలకి ఆహారం అందించడం వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు పూర్ణచంద్ చిన్నారి హాస్పటల్ డాక్టర్ దుర్గాప్రసాద్,ఇఎన్ టి స్పెషలిస్ట్ వై.జగన్మోహన్‌రావు,హరివిల్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ శశికాంత్,ఉపాధ్యక్షులు షేక్ రఫీ, జాయింట్ సెక్రెటరీ యు.కనకారావు, కోశాధికారి ఎం. రవికుమార్ ఎం.వి.ప్రసాద్,తదితర సభ్యులు పాల్గొన్నారు.